RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

తెలంగాణ | ఎడిటర్ : చెరుకు ఉపేందర్ | గురువారం | 25.7.2024
సంపుటి : 1 | సంచిక : 330 | పేజీలు : 4 | వెల : రూ. 5/-

# బడ్జెట్‌లో అన్ని రాష్ట్రాల పేర్లు ప్రస్తావించడం అసాధ్యం

- గతంలో కాంగ్రెస్ కూడా బడ్జెట్ ప్రసంగంలో ఇలాగే చేసింది
- రాజ్యసభలో విపక్షాల విమర్శలపై నిర్మల కౌంటర్
- బడ్జెట్ తీరుపై విపక్షాల నిరసన



న్యూఢిల్లీ,(ప్రభాత సూర్యుడు): కేంద్ర బడ్జెట్ విపక్షాపూరితంగా ఉందంటూ విపక్షాలు చేస్తున్న ఆరోపణలను ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తిప్పికొట్టారు. విపక్షాలు 'దారుణమైన ఆరోపణలు' చేస్తున్నాయని విరుచుకుపడ్డారు. తమ రాష్ట్రాలకు నిధులు, పథకాలు మంజూరు చేయలేదంటూ ప్రజలను తప్పుదారి పట్టించేందుకు కాంగ్రెస్ సారథ్యంలోని విపక్ష పార్టీలు ఉద్దేశపూర్వకంగా ప్రయత్నాలు చేస్తున్నాయని అన్నారు. వివక్ష చూపారంటూ కాంగ్రెస్ విపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే చేసిన ఆరోపణలపై నిర్మలా సీతారామన్ రాజ్యసభలో బుధవారంనాడు మాట్లాడుతూ, విపక్షాలు మరీ ముఖ్యంగా మల్లికార్జున్ ఖర్గే ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమని అన్నారు. చాలా రాష్ట్రాలు పేర్లు మంత్రి ప్రస్తావించ లేదని, కేవలం రెండు రాష్ట్రాల పేర్లే ప్రస్తావించానని ఖర్గే అంటున్నారు. కాంగ్రెస్ పార్టీ చాలాకాలం ఈ దేశాన్ని పాలించింది. చాలా బడ్జెట్‌లు కూడా ప్రవేశపెట్టింది. ప్రతి బడ్జెట్‌లోనూ దేశంలోని అన్ని రాష్ట్రాల పేర్లు ప్రస్తావించే అవకాశం రాదనే విషయం ఆ పార్టీకి బాగా తెలుసు' అని నిర్మలా సీతారామన్ వివరించారు. ఈ ఏడాది ఫిబ్రవరి 1న ఓట్ ఆన్ అకౌంట్ సమర్పించగా, ఈ ఏడాది మొత్తానికి

2 లో



టేకాఫ్ అవుతుండగా

## కూలిన విమానం..!

నేపాల్ (ప్రభాత సూర్యుడు) : నేపాల్ రాజధాని కాఠ్మాండులో ఘోర విమాన ప్రమాదం చోటు చేసుకుంది. కాఠ్మాండూ విమానాశ్రయం నుంచి టేకాఫ్ అవుతున్న సమయంలో ఆ విమానం కూలిపోయింది. ఆ విమానంలో మొత్తం 19 మంది ఉన్నారు. ఇప్పటివరకు నలుగురి మృతదేహాలను వెలికి తీశారు. కాఠ్మాండూలోని త్రిభువన్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ నుంచి బుధవారం ఉదయం శౌర్య ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానం బయల్దేరింది. విమానం టేకాఫ్ అవుతున్న సమయంలో క్రాష్ అయింది. దాంతో మంటలు చెలరేగి పెద్ద ఎత్తున పొగలు వ్యాపించాయి. ఆ విమానంలో సిబ్బందితో సహా మొత్తం 19 మంది ఉన్నారు. ఈ ప్రమాదంలో విమానం మొత్తం దగ్ధమైంది. దీంతో ఆ విమానంలో ఉన్న 19 మందిలో 18 మంది మరణించారు. విమాన పైలెట్ తీవ్ర

2 లో

## సింగరేణిని ప్రవేటీకరించం

**– కిషన్ రెడ్డి**



న్యూఢిల్లీ, (ప్రభాత సూర్యుడు): సింగరేణిని ప్రవేటీకరించే ప్రసక్తే లేదని కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలో స్పష్టం చేసింది. ప్రశ్నోత్తరాల సందర్భంగా సింగరేణి ప్రైవేటీ కరణపై పెద్దపల్లి ఎంపీ వంశీ ప్రశ్నించారు. ఈ సంద

2 లో

ఏకగ్రీవంగా

## ఆమోదించిన శాసనసభ

- కేంద్రం తీరు తదితర అంశాలపై వాడీవేడీగా సభలో చర్చ
- నీతి ఆయోగ్ భేటీని బహిష్కరిస్తున్నట్లు సిఎం ప్రకటన
- తీర్మానాన్ని వ్యతిరేకిస్తూ బిజెపి వాకౌట్



హైదరాబాద్, (ప్రభాత సూర్యుడు): కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై చర్చించిన అసెంబ్లీ కేందరం తీరును నిరసిస్తూ ..ఏకగ్రీవంగా తీర్మానానికి బుధవారం తెలంగాణ శాసనసభ ఆమోదం తెలిపింది. 'కేంద్ర బ్జడెట్‌లో తెలంగాణకు అన్యాయం' అనే అంశంపై సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టారు. బీజేపీ మినహా అన్ని పార్టీలు ఈ తీర్మానంపై తమ అభిప్రాయాలను తెలిపాయి. బీజేపీ మాత్రమే ఈ తీర్మానాన్ని వ్యతిరేకించింది. తీర్మానానికి వ్యతిరేకంగా బీజేపీ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగిందని, తెలంగాణపట్ల కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపిందని తీర్మానంలో పేర్కొన్నారు. బడ్జెట్‌ను సవరించి తెలంగాణకు నిధులు ఇవ్వాలని ఈ తీర్మానం ద్వారా

2 లో

రైల్వే కేటాయింపుల్లో

## తెలుగు రాష్ట్రాలకు పెద్దపీట



కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడి

న్యూఢిల్లీ, (ప్రభాత సూర్యుడు): ఆంధ్రప్రదేశ్‌లో ఈ ఏడాది రైల్వేలకు రూ.9,151 కోట్లు కేటాయించామని కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. కేంద్ర బడ్జెట్‌లో తెలుగు రాష్ట్రాలకు రైల్వే కేటాయింపులపై దిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన వివరించారు. యూపీఏ ప్రభుత్వంలో కేటాయింపుల కంటే పదింతలు పెంచామన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కూడా వందశాతం రైల్వే లైన్ల విద్యుద్దీకరణ జరిగిందన్నారు. రాష్ట్రంలో రూ.73,743 కోట్లతో రైల్వే ప్రాజెక్టు పనులు కొనసాగుతున్నాయని

2 లో

## రైతు ప్రతినిధులతో రాహుల్

**ఎంఎస్‌పీకి చట్టబద్ధతపై ప్రైవేటు బిల్లు తెచ్చే యోచన**

న్యూఢిల్లీ,(ప్రభాత సూర్యుడు): పండించిన పంటలపై కనీస మద్దతు ధరకు హామీ ఇచ్చేలా చట్టం చేయాలంటూ రైతులు చిరకాల డిమాండ్ ఊపందుకోనుంది. దీనిపై విపక్షాలు ప్రైవేటు మెంబర్ బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టే అవకాశం కూడా ఉంది. కాంగ్రెస్ నేత, లోక్‌సభలో విపక్ష నాయకుడు రాహుల్ గాంధీని 12 మంది సభ్యుల రైతు ప్రతినిధుల బృందం బుధవారంనాడు కలుసుకుంది. తమ చిరకాల డిమాండ్

2 లో



## నేడు అసెంబ్లీలో బడ్జెట్ సమర్పణ

**బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న భట్టి విక్రమార్క**



హైదరాబాద్,(ప్రభాత సూర్యుడు): తెలంగాణ అసెంబ్లీలో ఆర్థికమంత్రి మల్లు భట్టి విక్రమార్క గురువారం బడ్జెట్ ప్రవేశ పెట్టను న్నారు. బుధవారం బడ్జెట్ అన్యాయాలపై చర్చించిన అనంత రం శాసనసభ నేటికి వాయిదా పడింది. మధ్యాహ్నం సభ తిరిగి ప్రారంభం కానుంది. మధ్యాహ్నం 12 గంటలకు డిప్యూటీ సీఎం, రాష్ట్ర ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. తర్వాత బడ్జెట్‌పై చర్చ జరగనుంది. మంగళవారం సీఎం రేవంత్ రెడ్డి బడ్జెట్‌పై చర్చకు సమాధానం ఇచ్చే అవకాశం ఉంది.కాగా, శాసనసభలో బుధవారం తెంగాణకు అన్యాయం' అనే తీర్మానంపై చర్చ జరిగింది. అన్ని పార్టీల నేతలు ఈ తీర్మానంపై తమ అభిప్రాయాలను వెల్లడించారు. బీఆర్ఎస్ తరపున పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు అసెంబ్లీలో మాట్లాడారు. తీర్మానానికి వ్యతిరేకంగా బీజేపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీ నుంచి వాకౌట్ చేశారు.

# సంపాదకీయం

## తెలంగాణ బిజెపి నేతలు ఆత్మవిమర్శ చేసుకోవాలి!

నిస్సిగ్గుగా..నిర్లజ్జగా తెలంగాణ పట్ల చూపిన విక్ష గురించి ఎంత తక్కువగా చెప్పుకుంటే అంత మంచిది. నిజంగానే మోడీ తెలంగాణ పట్ల కక్షసాధింపు చాటుకున్నారు. ఒక్క పైసా కూడా కేటాయింపులు లేకుండా కొన్ని రాష్ట్రాలను నిర్లక్ష్యం చేశారు. బడ్జెట్లో తెలంగాణకు అన్యాయం చేశారు. ఇందులో నూటికినూరు శాతం నిజం. కేవలం ఎన్‌డిఎ భాగస్వామ్య రాష్ట్రాలకు మాత్రమే మేలు కలిగేలా తీసుకున్న నిర్ణయాలు సరికాదు. నిజానికి తెలంగాణ లేదా ఏ రాష్ట్రం అభివృద్ధి చెందినా అది దేశం అభివృద్ధికిందకే లెక్క. కానీ అలాంటి ప్రతిపాదనలు తెలంగాణ విషయంలో ఏమీ జరగలేదు. సిఎం రేవంత్, మంత్రులు పలుమార్లు ఢిల్లీ చుట్టు తిరిగి వినతిపత్రాలు సమర్పించినా..సున్నా చూపారు. కేంద్ర ఆర్థిక శాఖామంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్ ఎలా ఉన్నా తెలంగాణకు మాత్రం తీవ్ర అన్యాయం చేశారు. కీలకమైన రంగాలు వేటికీ ఘనమైన కేటాయింపులు జరపలేదు. ఎన్నో ఆశలతో ఇచ్చిన వినతిపత్రాల ను చిత్తు కాగితాల కింద మార్చినట్లుగా కనిపిస్తోంది. తెలంగాణకే కాదు దేశం మొత్తం మీద కేటాయింపులు సరిగా లేదు. పేదలను గట్టెక్కించే ప్రయత్నాలు జరగలేదు. ధరలు ఎలా తగ్గించాలో చెప్పలేదు. ధరల పెరుగుదలకు కారణమై, సామాన్యుల దైనందిన జీవితాన్ని అతలాకుతలం చేస్తున్న ద్రవ్యోల్బణాన్ని అరికట్టటానికి ఏ చర్యలూ ప్రకటించలేదు. ఈ దశాబ్ది ఆఖరికి పదికోట్ల ఉద్యోగాలు సృష్టిస్తామని ఘనంగా పేర్కొన్నా- అందుకు తగిన కార్యాచరణ, నిధుల కేటాయింపూ కనపడలేదు. ఉపాధి అనుసంధాన ప్రోత్సాహక పథకం యజమానులకు ఉపయోగపడుతుంది తప్ప ఉద్యోగార్థులకు పెద్దగా మేలు చేసేది కాదు. యువతకు నైపుణ్య శిక్షణ ఇస్తారు సరే ..శిక్షణానంతరం ఉద్యోగాల మాటేమిటి? అన్న ప్రశ్నకు ఈ బడ్జెట్‌లో సమాధానం లేదు. ఏడాదికి సగటున 78.5 లక్షల ఉద్యోగాలు సృష్టిస్తామన్న మంత్రి మాట, గతంలో మోడీ ఇచ్చిన ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాల హామీ వలె డొల్లగా కనిపిస్తోంది. వ్యవసాయ రంగం మీద, ఉపాధి హామీ పథకం మీదా గతంలో మాదిరిగానే మోడీ ప్రభుత్వపు చిన్నచూపు కొనసాగింది. ఎరువుల రాయితీని మరింత తగ్గించి, రైతులకు ద్రోహం చేసింది. గ్రామీణ వ్యవసాయ కార్మికులకు, చిన్న రైతులకు, పేదలకు తోడ్పాటునిస్తున్న ఉపాధి హామీకి నిధులను తెగ్గోసింది. గత బడ్జెట్‌తో పోలిస్తే ఎరువుల సబ్సిడీలో రూ.24,894 కోట్లు, ఆహార సబ్సిడీలో రూ.7082 కోట్లు కోత పెట్టారు. పాలమూరు-రంగారెడ్డి విషయం పేర్కొనలేదు. ట్రిపుల్ ఆర్ గురించి మాట్లాడలేదు. ఓ పక్క ఎపికి రూ.15 వేల కోట్ల నిధులతో పాటు రోడ్లు, మౌలిక వసతుల కల్పనకు, రాజధాని నిర్మాణానికి నిధులు కేటాయించిన కేంద్రం, కానీ, తెలంగాణకు మాత్రం హైదరాబాద్ టు బెంగళూరు పారిశ్రామిక కారిడార్ అభివృద్ధికి అత్తెసరు నిధులు మినహా మరెక్కడా తెలంగాణకు నిధుల ప్రస్తావన తీసుకురాలేదు. అయితే, హైదరాబాద్ టు బెంగళూరు పారిశ్రామిక కారిడార్‌కు సంబంధించి తెలంగాణ పరిధి 150 కిలో మీటర్లు మాత్రమేనని దీనివల్ల పెద్దగా ఒనగూరే ప్రయోజనం లేదని కాంగ్రెస్ నాయకులు ఆరోపిస్తున్నారు. దీంతోపాటు తెలంగాణలోని ప్రాజెక్టులను జాతీయ హోదా ఇవ్వాలని 10 ఏళ్లుగా విజ్ఞప్తి చేస్తున్నా ఆ దిశగా కేంద్రం పట్టించుకోకపోవడం దారుణం. గత 10 ఏళ్లుగా ప్రతి బడ్జెట్‌లోనూ తెలంగాణకు కేంద్రం మొండిచేయి చూపుతుండడం, ఈబడ్జెట్ లో కూడా తెలంగాణకు మళ్లీ భంగపాటే ఎదురుకావడంతో సిఎం రేవంత్, మంత్రులు, దీనిపై అసెంబ్లీలో చర్చించాలని నిర్ణయించారు. ప్రస్తుతం తెలంగాణ నుంచి బిజెపికి చెందిన ఎంపిలను ఎనిమిది మంది గెలిపించినా రాష్ట్రానికి నరేంద్ర మోడీ నిధులు కేటాయించకపోవడం దారుణం కాక మరోటి కాదు. కేంద్ర బడ్జెట్‌లో ఎపి రీ ఆర్గనైజేషన్ యాక్ట్‌ను ప్రత్యేకంగా ప్రస్తావించినా ఆ యాక్ట్ పరిధిలోకి వచ్చే తెలంగాణ పేరు మాత్రం ప్రస్తావించలేదు. బిజెపి మిత్రపక్ష పార్టీలైనా జేడీయూ, టిడిపి పాలిత రాష్ట్రాలైన బీహార్, ఎపిలకే ప్రధాని మోడీ అధిక ప్రాధాన్యత ఇచ్చారు. ఎపి రాజధాని అమరావతి నిర్మాణానికి రూ.15 వేల కోట్లు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అందజేయనుండగా రాబోయే సంవత్సరాల్లో మరింత ఆర్థిక సాయం అందిస్తామని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. దీంతోపాటు పోలవరం ప్రాజెక్టును వీలైనంత త్వరగా పూర్తి చేయడానికి తమవంతు కృషి చేస్తామని కేంద్రం హామి ఇవ్వడం విశేషం. రీ ఆర్గనైజేషన్ యాక్ట్ ప్రకారం ఎపిలో పారిశ్రామిక అభివృద్ధికి తోడ్పాటునందించడంతో పాటు విశాఖపట్నం టు చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్‌కు తోడ్పాటు, కొప్పర్తి, ఓర్వకల్లు ఇండస్ట్రియల్ కారిడార్‌కు అవసరమైన మౌలిక వసతులన్నీ కల్పిస్తామని కేంద్రం హామీ ఇచ్చింది. ఆర్థిక ప్రగతికి దోహదం చేసే పారిశ్రామిక కారిడార్లకు ఈ ఆర్థిక సంవత్సరంలో అదనపు నిధులు కేటాయిస్తామని కేంద్రం సూచించింది. తెలంగాణలోని వెనుకబడిన జిల్లాలకు ఇదే కోటాలో నిధులు ఇవ్వాలని విజ్ఞప్తి చేసినా కేంద్రం మాత్రం కనీసం పట్టించుకోలేదు. తెలంగాణ లోని ఏ ఒక్క ఇరిగేషన్ ప్రాజెక్టుకు నిధులు కేటాయించకపోగా పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును ఏఐబిపి స్కీంలోకి తీసుకోకపోవడం విశేషం.

## గ్రామ అభివృద్ధికి కృషి చేయాలి

### - సామాజిక కార్యకర్త నోముల యాదగిరి



రామన్నపేట - ప్రభాత సూర్యుడు : ప్రజలకు అందుబాటులో ఉంటూ, నీర్నేముల గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని సామాజిక కార్యకర్త నోముల యాదగిరి పంచాయతీ సెక్రెటరీ మిరియాల లక్ష్మిని కోరారు. రామన్నపేట మండలం నీర్నేముల గ్రామ పంచాయతీ నూతన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన మిరియాల లక్ష్మిని నోముల యాదగిరి మర్యాద పూర్వకంగా కలిసి, శాలువాతో సన్మానించారు. ప్రజా సమస్యల పరిష్కార దిశగా కృషి చేస్తూ, గ్రామ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ వార్డు సభ్యులు చిప్పలపల్లి సత్తయ్య, నోముల లలిత, గ్రామ యువకులు సుర్వి శివ, సుర్వి సత్యనారాయణ, కోయగురా నవీన్, దాసరి శ్రవణ్, రాంబాబు, శంకర్, వినయ్, మహేష్, గ్రామపంచాయతీ సిబ్బంది మారమ్మ పద్మ తదితరులు పాల్గొన్నారు.

## రైతు ప్రతినిధులతో రాహుల్

అయిన ఎంఎస్‌పీకు చట్టబద్ధత కల్పించేలా ప్రైవేటు మెంబర్ బిల్లు ప్రవేశపెట్టాలని రాహుల్‌ను ప్రతినిధి బృందం కోరినట్టు తెలుస్తోంది.మరోవైపు, కనీస మద్దతు ధర హామీ చట్టం కోసం తమ కార్యాచరణను సంయుక్త కిసాన్ మోర్చా, కిసాన్ మజ్దూర్ మోర్చా ప్రకటించాయి. తాజా నిరసనల్లో భాగంగా దేశవ్యాప్తంగా మోదీ ప్రభుత్వం దిష్టిబొమ్మలను దగ్ధం చేయనున్నట్టు తెలిపింది. విపక్షాల ప్రైవేటు బిల్లుకు మద్దతుగా 'లాంగ్ మార్చ్'కు కూడా సిద్ధమవుతున్నారు.

ఆగస్టు 15న ట్రాక్టర్ ర్యాలీ

కాగా, తమ డిమాండ్ల సాధన కోసం ఆగస్టు 15వ తేదీన దేశవ్యాప్తంగా ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించనున్నట్టు రైతు నేతలు ప్రకటించారు. కొత్త క్రిమినల్ చట్టాల ప్రతులను కూడా దగ్ధం చేయనున్నట్టు తెలిపారు. ఆగస్టు 31వ తేదీకి 'ఢిల్లీ ఛలో' మార్చ్ 200 రోజులు పూర్తిచేసుకుంటుందని, పంజాబ్, హర్యానా సరిహద్దులోని ఖనౌరి, శంభు, తదితర ప్రాంతాలకు ప్రజలు చేరుకోవాలని సంయుక్త కిసాన్ మోర్చా, కిసాన్ మజ్దూర్ మర్చా నేతలు పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 1న ఉత్తరప్రదేశ్‌లోని సంభల్ జిల్లాలో మెగా ర్యాలీ నిర్వహించనున్నట్టు తెలిపారు.

**రైతులను రానీయలేదు..**

కాగా, రాహుల్ గాంధీ మీడియాతో మాట్లాడుతూ, రైతు నేతలను తామే ఆహ్వానించామని, అయితే వారిని ఇక్కడకు (పార్లమెంటుకు) అనుమతించ లేదని చెప్పారు. బహుశా వారు రైతులు కావడమే అందుకు కారణం కావచ్చని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.

## సింగరేణిని ప్రవేటీకరించం

ర్భంగా మంత్రి కిషన్ రెడ్డి ఈ మేరకు సమాధానం ఇచ్చారు. దేశంలో ఏ బొగ్గుగనినీ ప్రైవేటుపరం చేసే ఆలోచన తమ ప్రభుత్వానికి లేదని చెప్పారు.ప్రైవేటీకరణ చేయాలంటే 51 శాతం వాటా ఉన్న రాష్ట్ర నిర్ణయమే కీలకని చెప్పారు. సింగరేణి ప్రైవేటీకరణ అంశం రాష్ట్ర ప్రభుత్వ చేతుల్లోనే ఉందని వెల్లడించారు. ఒడిశాతో చర్చించి సింగరేణికి ఒక గనిని కేటాయిం చామని తెలిపారు. సింగరేణికి కేంద్రం నుంచి పూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు.

## ఏకగ్రీవంగా ఆమోదించిన శాసనసభ

కేంద్రాన్ని శాసనసభ కోరింది. ఎన్నోమార్లు ఢిల్లీ వెళ్లి ప్రధానిని, మంత్రులను కలిసి వినతిపత్రాలు ఇచ్చామని సిఎం అన్నారు. రాష్ట్రానికి నిధులు తెచ్చేందుకు ఢిల్లీలో దీక్ష చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్, హరీశ్‌రావు చేసిన డిమాండ్‌పై కూడా రేవంత్ స్పందించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద దీక్ష చేయడానికి సిద్ధమని ప్రకటిస్తామన్నారు. విపక్ష నేతగా కేసీఆర్ వస్తే.. ప్రభుత్వాధినేతగా తాను వస్తానని చెప్పారు. రాష్ట్రానికి నిధుల కోసం కేసీఆర్ ముందుకు రావాలన్నారు. మీరు తేదీ నిర్ణయించండి.. మేము దీక్షకు సిద్ధమని ప్రకటించారు. ప్రధానిని ఎన్నో అడిగాం.. ఒక్కటీ ఇవ్వలేదని భట్టి విక్రమార్క అసంతృప్తి వ్యక్తం చేశారు. మా ప్రతిపాదనలు కేంద్రం పరిగణనలోకి తీసుకోలేదు. తెలంగాణ దేశంలో భాగం కాదా? ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధంగా కేంద్రం వ్యవహరించిందన్నారు. కేంద్రం తీరుతో రాష్ట్రాలన్నీ ఆలోచనలో పడ్డాయి. తెలంగాణను కేంద్రం గాలికి వదిలేసిందన్నారు. ఈ క్రమంలో నిరసనలో భాగంగా నెల 27న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన ఢిల్లీలో జరిగే నీతి ఆయోగ్ సమావేశాన్ని బహిష్కరించడం ద్వారా తొలి నిరసన తెలియ చేస్తామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించారు. అందరం ఏకతాటిపై ఉంటే కేంద్రం మెడలు వంచి నిధులు సాధించుకోవటం పెద్ద కష్టం కాదన్నారు. రాష్ట్రాలకు న్యాయంగా దకాల్సిన వాటా దక్కడంలేదు. కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు ఆఖరు నిముషం వరకు ప్రయత్నం చేశాం. తెలంగాణ హక్కులకు భంగం కలిగించినందుకు, నిధుల కేటాయింపులో జరిగిన అన్యాయానికి నిరసనగా ఈ నెల 27న జరిగే నీతి ఆయోగ్ సమావేశాన్ని బహిష్కరిస్తున్నాం అని అసెంబ్లీలో ప్రకటించారు. నీతి ఆయోగ్ సమావేశాన్ని ఇతర సీఎంలు కూడా బరిష్కరించారు. తమిళనాడు సీఎం స్టాలిన్ , కర్ణాటక సీఎం సిద్ధ రామయ్య, హిమాచల్ ప్రదేశ్ సీఎం సుఖ్‌వీందర్ సింగ్ సుఖు నీతి ఆయోగ్ మీటింగ్‌కు హాజరు కావడం లేదు. తమ పార్టీ ముఖ్యమంత్రులు ముగ్గురు ఈ సమావేశానికి హాజరు కారని కాంగ్రెస్ ఢిల్లీలో ప్రకటించింది. బడ్జెట్‌లో కేంద్రం చూపిన వైఖరిపై బెంగాల్, కేరళ ముఖ్యమంత్రులు ఆగ్రహం వ్యక్తం చేసినప్పటికీ.. వారు నీతి ఆయోగ్ సమావేశానికి గైర్హాజర్ అయ్యే విషయంపై ఎలాంటి ప్రకటన చేయలేదు. అంతకుముందు రాష్ట్ర ప్రయోజనాలకోసం అందరం కలిసి పోరాడుదామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రయోజనాల కోసం రాజకీయాలు పక్కన పెట్టి అందరం కలిసి కేంద్రంతో పోరాటం చేద్దామన్నారు. తామను ప్రవేశపెట్టిన చర్చకు ప్రతిపక్షాల నుంచి ఆశించిన మద్దతు లభించకపోవడం దురదృష్టకరమని అన్నారు. రాష్ట్రానికి అన్యాయం జరిగినందుకే తమకు బాధగా ఉందని చెప్పారు. పాలమూరు రంగారెడ్డికి జాతీయ హోదా ఇవ్వాలని, మూసీ ప్రక్షాళనకు నిధులు కావాలని అడిగామని అన్నారు. తాము పెట్టిన చర్చకు విపక్షాల నుంచి ఆశించిన స్థాయిలో స్పందన రాలేదని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి గతంలో మండలిలో ఎ÷-లోర్ లీడర్ గా పనిచేశారని, మాజీ మంత్రి కేటీఆర్ సీఎం పై మాట్లాడిన తీరు బాగాలేదని చెప్పారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన తీర్మానానికి బీజేపీ సభ్యులు మద్దతు ఇవ్వాలని కోరారు.

## రైల్వే కేటాయింపుల్లో తెలుగు రాష్ట్రాలకు పెద్దపీట

వెల్లడించారు. అమృత్ పథకం కింద 73 రైల్వే స్టేషన్లు అభివృద్ధి చేస్తున్నట్టు చెప్పారు. అమరావతి రైల్వే ప్రాజెక్టు పనులు పురోగతిలో ఉన్నాయి. అమరా వతిని అనుసంధానిస్తూ 56 కి.మీ మేర రూ.2,047 కోట్లతో ప్రాజెక్టు రూపొందించాం. రైల్వే పనులపై డీపీఆర్‌ను నీతి ఆయోగ్ ఆమోదించింది. మరిన్ని అనుమ తుల కోసం కొంత సమయం పట్టే అవకాశముంది. విశాఖలో రైల్వే జోన్ ఏర్పాటుకు స్థలం కేటాయిం పై రాష్ట్ర ప్రభుత్వంతో చర్చిస్తు న్నాం. భూమి కేటాయించాలని అధికారులను ఇప్పటికే ఏపీ సీఎం చంద్రబాబు ఆదేశించారని కేంద్ర మంత్రి తెలిపారు. 'తెలంగాణలో రైల్వే లైన్లు వంద శాతం విద్యుద్దీకరణ జరిగా యి. రాష్ట్రంలో రూ.32, 946 కోట్లతో రైల్వే ప్రాజెక్టులు కొనసాగుతున్నాయి. అమృత్ పథకం కింద 40 రైల్వే స్టేషన్లు పూర్తిగా అభివృద్ధి జరిగాయని కేంద్ర మంత్రి వివరించారు.సౌత్ కోస్ట్ రైల్వే జోన్ కోసం గతంలో కేటాయించిన భూమికి బ్యాక్ వాటర్ సమస్య ఉందని, రాష్ట్ర ప్రభుత్వం భూమి కేటాయించిన తర్వాత నిర్మాణం ప్రారంభిస్తామని అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. విజయవాడ ఏరుపాలెం నుంచి అమరావతికి కృష్ణనది మీదుగా రూ.2,047కోట్లతో 56కి.మీ. మేర రైల్వే లైన్ నిర్మాణం చేపట్టనున్నట్లు కేంద్ర మంత్రి వెల్లడించారు. అమరావతి రైల్వే లైన్ కోసం నీతి అయోగ్ అనుమతి ఇచ్చిందని, ప్రాజెక్టు పూర్తి కావడానికి కొంత సమయం పడుతుందని ఆయన తెలిపారు. విజయవాడ నుంచి ముంబైకు వందే భారత్ సాధ్యం కాదని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ చెప్పారు. తెలంగాణలో గడిచిన 10ఏళ్లలో 437 ఫ్లైఓవర్లు, అండర్ పాస్‌ల నిర్మాణం జరిగిందన్నారు. దేశంలో రూ.1.9లక్షల కోట్లతో రైల్వే సేఫ్టీ కోసం కేటాయింపులు చేసినట్లు ఆయన వెల్లడించారు. రైల్వే ప్రమాదాలు యూపీఏ హయాంతో పోలిస్తే తమ ప్రభుత్వంలో 60శాతం తగ్గాయని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ చెప్పుకొచ్చారు.

## టేకాఫ్ అవుతుండగా కూలిన విమానం..!

గాయాలపాలయ్యాడు. సమాచారం అందుకున్న వెంటనే సహాయక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఎమ్ఆర్ సఖ్యాగా గుర్తించి సిబ్బంది, అతడిని విమానం నుంచి బయటకు తీసి కాఠ్మాండూ మెడికల్ కాలేజ్ హాస్పిటల్‌కు తరలించారు. పైలెట్‌కు కంటిపై గాయాలు అయినట్టు తెలుస్తోంది. చికిత్స అనంతరం అతడు కోలుకున్నట్టు వార్తలు వస్తున్నాయి. ప్రత్యక్ష సాక్షులు చెప్పిన సమాచారం ప్రకారం. ఆ విమానం రన్ వైపై వెళుతుండగా జారిపోయి దాని రెక్క కిందకు తగిలింది. దీంతో మంటలు చెలరేగాయి. విమానం గాల్లోకి ఎగిరిన తర్వాత ఆ మంటలు మరింత పెద్దవై విమానం క్రాష్ అయిపోయింది. ఆ విమానం స్థానిక శౌర్య ఎయిర్‌లైన్స్‌కు చెందినది. కాగా, ఇటీవలి కాలంలో నేపాల్‌లో విమాన ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. బడ్జెట్ కొరత కారణంగా సరైన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేకపోవడం, అక్కడి అననుకూల పరిస్థితులు ఈ ప్రమాదాలకు కారణాలు. అక్కడ రన్ వేలు మంచుతో నిండిన కొండల మధ్యలో ఉంటాయి. అలాంటి పరిస్థితుల్లో విమానాలను నడపడం బాగా అనుభవం ఉన్న పైలెట్లకు కూడా కత్తి మీద సామే అని నిపుణులు పేర్కొంటున్నారు.

## బడ్జెట్‌లో అన్ని రాష్ట్రాల పేర్లు ప్రస్తావించడం అసాధ్యం

మంగళవారం పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టామని, ప్రసంగంలో ఎక్కువ రాష్ట్రాల పేర్లు ప్రస్తావించ లేదని సీతారామన్ చెప్పారు. మోదీ సారథ్యంలోని కేంద్ర మంత్రివర్గం వర్దన్‌లో ఒక నౌకాశ్రయం ఏర్పాటు చేయాలని నిర్ణయించిందని, కానీ మంగళవారంనాటి బడ్జెట్ లో మహారాష్ట్ర ప్రస్తావించలేదని అన్నారు. దాని అర్థం మహారాష్ట్రను నిర్లక్ష్యం చేసినట్టా? అని ప్రశ్నించారు. తన ప్రసంగంలో ఎక్కువ రాష్ట్రాల పేర్లు, మేజర్ ప్రాజెక్టుల పేర్లు ప్రస్తావనకు రానంత మాత్రాన భారత ప్రభుత్వ స్కీమ్‌లు, పథకాలు వాటికి వర్తించవని అర్థమా వరల్డ్ బ్యాంకు, ఏడీబీ, ఏఐబీ వంటి సంస్థల నుంచి పొందిన ఎయిడెడ్ అసిస్టెన్స్ ఆ రాష్ట్రాలకు వెళ్లవని అర్థమా? అని ప్రశ్నించారు. బడ్జెట్ ప్రసంగంలో దేశంలోని అన్ని రాష్ట్రాల పేర్లు చోటుచేసుకోవడమనే అశంపై కాంగ్రెస్ పార్టీకి నిర్మలా సీతారామన్ సవాలు చేశారు. కాంగ్రెస్ పార్టీ గతంలో చేసిన బడ్జెట్ ప్రసంగాల్లో అన్ని రాష్ట్రాల పేర్లు ప్రస్తావించిన సందర్భం ఒక్కటైనా ఉందా? అని మంత్రి ప్రశ్నించారు. నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బ్జడెట్‌లో పలు రాష్ట్రాల పట్ల వివక్ష చూపించారంటూ 'ఇండియా' కూటమి ఎంపీలు పార్లమెంటు ఆవరణలో బుధవారంనాడు నిరసనకు దిగారు. కుర్చీని కాపాడుకునే బడ్జెట్, విపక్షాపూరిత బడ్జెట్‌అంటూ ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేశారు. విపక్ష నేతలు రాహుల్ గాంధీ, కాంగ్రెస్ ఎంపీ సోనియాగాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్, టీఎంపీ ఎంపీ దోలాసేన్ తదితరులు ఈ నిరసన ప్రదర్శనలో పాల్గొన్నారు.



# రేపు మేడిగడ్డకు బీఆర్ఎస్ నేతలు

**హైదరాబాద్ – ప్రభాత సూర్యుడు** : నేడు (గురువారం) తెలంగాణ అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టిన అనంతరం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలందరం కలసి మేడిగడ్డ పర్యటనకు వెళ్తామని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. 26న మేడిగడ్డ, కన్నెపల్లి పంప్ హౌజ్ను సందర్శిస్తామని తెలంగాణ భవన్ లో జరిగిన సమావేశంలో చెప్పారు. లక్షల క్యూసెక్కుల నీటిని ఎత్తిపోయడం లేదని దుయ్య బట్టారు. కాంగ్రెస్, బీజేపీని చెరో ఎనిమిది సీట్లలో గెలిపిస్తే రాష్ట్రానికి గాడిద గుడ్డు ఇచ్చారని విమర్శించారు.

# ఫిజియోథెరపీ దివ్యాంగులకు వరం:ఎంఈఓ

ప్రకాశం జిల్లా కంభం, **(ప్రభాత సూర్యుడు)**:స్థానిక బోర్డు స్కూల్ భవిత కేంద్రంలో దివ్యాంగ చిన్నారులకు నిర్వహించిన ఫిజియోథెరపీ క్యాంపును మండల విద్యాశాఖ అధికారిణి కె.శర్వాణి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రమం తప్పని ఫిజియోథెరపీ దివ్యాంగులకు వరమనీ, శారీరక మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు వైద్యుల సలహాలను పాటించాలని అన్నారు. తల్లిదండ్రుల అవిద్య మరియు అవగాహన లోపమే వారి స్థితికి కారణమనీ, చిన్న వయసులో పెళ్ళిళ్ళు అనారోగ్య హేతువని తల్లిదండ్రులను హెచ్చరించారు. సమాజం బాల్య వివాహాల పట్ల అవగాహన కలిగి ఉండాలనీ తద్వారా ఆరోగ్యకరమైన సమాజాన్ని చూడవచ్చని అన్నారు.అనంతరంబోర్డు స్కూల్లోని వసతులను,విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలనూ, మధ్యాహ్నభోజనాలను పరిశీలించారు.




# డబ్బుతో తల్లిదండ్రులకు న్యాయం జరగదు

## రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుమల్ల శ్రీధర్

నందికొట్కూరు, **(ప్రభాత సూర్యుడు)** :నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలంలో ముచ్చుమరిలో జరిగినటువంటి దారుణాన్ని వాసంతి తల్లిదండ్రులకు 10. లక్షల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చినంత మాత్రాన వారి కుటుంబానికి న్యాయం జరిగిందనుకోవడం అవివేకమని నిందితులను ప్రజల మధ్యకు తీసుకొచ్చి బహిరంగంగా వాళ్ళను ఉరితీయాలని హంతకులు మైనర్లు కాదు రాక్షసులుగా భవిష్యత్తులో మరిన్ని దుర్మార్గ పాల్పడతారని వారు చేసిన పెద్ద తప్పు కాబట్టి శిక్ష కూడా కఠినంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.




# అక్రమ ఉసక రవాణా ట్రాక్టర్ల పట్టివేత

కోసిగి, **(ప్రభాత సూర్యుడు)**: బుధవారం నాడు కోసిగి మండలం పరిధిలోని పీకల బెట్ట క్రాస్ రోడ్ వద్ద ఎస్సై తమ సిబ్బందితోపాటు తనిఖీలు నిర్వహిస్తుండగా పెదకడుబూరు కు చెందిన రెండు మహేంద్ర ట్రాక్టర్లు(1....%ూా% 39 టీజీ 7496 2...%ూా 39 చీ+% 9511)అక్రమంగా ఇసుకను రవాణా చేస్తూ పట్టుపడ్డాయి. మొదటి నేరము కింద ఒక్కొక్క ట్రాక్టర్కు పదివేల రూపాయల జరిమానా విధించినట్టు తెలిపారు.

# సీజనల్ వ్యాధుల నివారణకు

# ముందస్తు చర్యలు చేపట్టాలి

- ఎప్పటికప్పుడు ప్రజలకు అవగాహన కల్పించాలి
- ప్రతి శుక్రవారం డ్రైడే నిర్వహించాలి
- జిల్లా కలెక్టర్ శశాంక



**రంగారెడ్డి – ప్రభాత సూర్యుడు** :సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తూ, వ్యాధులు ప్రభుల కుండా తగిన ముందస్తు చర్యలు చేపట్టాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక అధికారులకు సూచించారు. వన మహోత్సవం, మహిళా శక్తి, వర్షాకాలంలో ప్రబలే సీజనల్ వ్యాధులపై జిల్లా కలెక్టర్ శశాంక వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల అధికారులు, స్పెషల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వన మహోత్సవంలో వర్షాకాలంలోనే మొక్కలు నాటే విధంగా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. మండల అధికారులు, గ్రామస్థాయి స్పెషల్ అధికారులు ఎప్పుడు అందుబాటులో ఉండి గ్రామంలో రోజువారీ నిర్వహించే పనులను విధిగా నిర్వహించాలని, త్రాగునీరు, వీధి దీపాలు, పారిశుద్ధం పై ప్రతి రోజు నివేదికను పంపించాలని డీపీఓకు సూచించారు. అంతే గాకుండా అధికారులు గ్రామాలలో పర్యటించాలని పేర్కొన్నారు. వైద్యారోగ్య శాఖతో పాటు మున్సిపల్, పంచాయతీరాజ్ తదితర శాఖలు కూడా పరస్పర సమన్వయంతో పని చేస్తూ, సీజనల్ వ్యాధుల నివారణకు అంకితభావంతో కృషి చేయాలని అన్నారు. ముఖ్యంగా సీజనల్ వ్యాధులు సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరిస్తూ, అవగాహన కల్పించాలని సూచించారు. పారిశుధ్య కార్యక్రమాలు క్రమం తప్పకుండా నిర్వహించాలని, ఎక్కడైనా నీరు నిల్వ ఉన్నట్లు గమనిస్తే ఆయిల్ బాల్స్ వేయాలని, దోమలు వ్యాప్తి చెందకుండా ఫాగింగ్ చేయాలని అన్నారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో సీజనల్ వ్యాధుల నివారణకు సంబంధించిన మందులు అందుబాటులో ఉంచాలని, వ్యాధుల పరిస్థితిపై రోజువారీగా నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. డెంగ్యూ కేసు నమోదైన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించి తక్షణమే నివారణ చర్యలు చేపట్టాలని, పరిస్థితిని ఉన్నతాధికారులకు తెలియజేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీలత, జెడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి, డీపీఓ సురేష్ మోహన్, పరిశ్రమల శాఖ అధికారి శ్రీలక్ష్మి, సంక్షేమ శాఖ అధికారి పద్మజా రమణ, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి రామేశ్వరి దేవి, జిల్లా అటవీ అధికారి సుధాకర్ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**డ్రై డే నిర్వహించాలి**

ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహించాలని, అన్ని ఇండ్లు, సంస్థలలో చేపట్టి, నిలువ నీటినంతటిని బయట పారబోసి దోమలు వ్యాప్తి చెందకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జిల్లాలో మహిళా శక్తి క్యాంటీన్ లను ఏర్పాట్లు చేయాలని, మైక్రో ఎంటర్ ప్రైజెస్, మీ సేవా కేంద్రాలు, స్టిచింగ్, మహిళా శక్తి క్యాంటీన్, జిల్లా, మండల, గ్రామాల వారీగా మహిళా సమైక్య సంఘాల గ్రూప్ లను ఎక్కువగా ఏర్పాటు చేయాలని అన్నారు. మహిళా శక్తి క్యాంటీన్ ల ఏర్పాటు పారదర్శకంగా ఉండాలని అన్నారు. బస్టాండ్ సమీపంలో, జనాలు ఎక్కువగా రద్దీ ఉన్నచోట గుర్తించి క్యాంటీన్ లు ఏర్పాటు చేయాలన్నారు.

# స్మార్ట్ కిడ్జ్ జ్యూట్ బ్యాగ్స్ ఆవిష్కరించిన కలెక్టర్ ముజామిల్ ఖాన్

## పర్యావరణ రక్షణకు కృషి చేస్తున్న పాఠశాల యాజమాన్యానికి కలెక్టర్ అభినందనలు







**ఖమ్మం, (ప్రభాత సూర్యుడు)** : స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాల ఆధ్వర్యంలో తయారుచేసిన జ్యూట్ బ్యాగులను జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ బుధవారం కలెక్టరేట్లో ఆవిష్కరిం చారు. స్మార్ట్ కిడ్జ పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య తో కలిసి కలెక్టర్ ముజామిల్ ఖాన్ ఈ జూట్ బ్యాగులను ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించడానికి ప్లాస్టిక్ కు వ్యతిరేకంగా జ్యూట్ బ్యాగులను ఉపయోగించాలని కోరారు. స్మార్ట్ కిడ్జ్ పాఠశాల జ్యూట్ బ్యాగులను ఉపయోగించాలన్న సామాజిక బాధ్యతతో జ్యూట్ బ్యాగులను తయారు చేయించి పంపిణీ చేయడం అభినందనీయం అన్నారు. గత మూడు సంవత్సరాలుగా స్మార్ట్ కిడ్జ్ పాఠశాల జ్యూట్ బ్యాగుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా నిర్వహించడం పాఠశాల సామాజిక బాధ్యతను తెలియజేస్తుందన్నారు. పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య సామాజిక అంశాల పట్ల బాధ్యతగా వ్యవహరించడాన్ని ప్రతి పాఠశాల కరస్పాండెంట్ స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ తమ పాఠశాలలో గత మూడు సంవత్సరాలుగా జ్యూట్ బ్యాగులను పంపిణీ చేస్తున్నామని , విద్యార్థులకు, తల్లిదండ్రులకు తమ ప్రాంతంలోని ప్రజలకు పంపిణీ చేస్తున్నామన్నారు. సమాజాన్ని చైతన్యం పరిచేలా పర్యావరణాన్ని పరిరక్షించడానికి జ్యూట్ బ్యాగుల పంపిణీ , వనమహోత్సవం నిర్వహించి మొక్కలను పెంచడం, సీడ్ బాల్స్ విద్యార్థులతో తయారు చేయించి జిల్లాలోని పలు ఖాళీ ప్రాంతాలలో వేయడం , మట్టి వినాయకులను పూజించాలని ప్రచారం చేయడం తదితర ప్రకృతి పరిరక్షణ చైతన్య కార్యక్రమాలను దశలవారీగా ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నామని వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# పబ్బతి రాధాకృష్ణ మూర్తి మరణించిన ఆయన చూపు సజీవం

పులివెందుల, **(ప్రభాత సూర్యుడు)**: పులివెందుల పట్టణం అమ్మవారి శాల వీధి పబ్బతి రాధాకృష్ణ మూర్తి (77 సంవత్సరాలు) మరణించడం తో ఆయన సతీమణి కృష్ణవేణమ్మ, కుమారులు లోకేశ్వర్ నాథ్, దక్షిణామూర్తి, కుమార్తె నిర్మల, కోడలు హరిత లక్ష్మి, లక్ష్మీ ప్రసన్న, అల్లుడు రాజేంద్ర ప్రసాద్ లు నేత్ర దానానికి అంగీకరిస్తూ స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజు కి సమాచారం ఇవ్వడం తో టెక్నీషియన్ హరీష్ తో కలిసి మృతుని స్వగృహం నందు పార్థివ దేహం నుండి కార్నియా లను సేకరించి హైదరాబాద్ లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధి కి పంపినట్టు తెలిపారు.ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ మనిషి మరణం తరువాత కూడా ఈ ప్రపంచాన్ని చూడాలి అంటే అది నేత్రదానం తో మాత్రమే సాధ్యం అని, కుటుంబం లోని వ్యక్తి లేదా సన్నిహితులు మరణించిన తరువాత కుటుంబ సభ్యులు నేత్రదానానికి అంగీకారం తెలుపుతూ 9966509364 లేదా 7093204537 లకి సమాచారం ఇచ్చినట్లు అయితే మృతదేహం వద్దకే వచ్చి కార్నియా లను సేకరించి చూపు కోల్పోయి అంధత్వం తో బాధపడుతున్న వరికి అమర్చి, మనిషి మరణం తరువాత కూడా ఈ ప్రపంచాన్ని చూసే గొప్ప వరం దేవుడు మనిషి కి మాత్రమే ఇచ్చారని కావున అపోహలు వీడి ప్రతి కుటుంబం నేత్రదానం కార్యక్రమం ను కుటుంబ సంప్రదాయంగా భావించి మనిషి మరణానంతరం మట్టి లో కలిసి పోకుండా నేత్రాలు కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికి ఉందని అన్నారు. ఈ సందర్భంగా నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులను బంధువులు, సన్నిహితులు, సేవాసమితి బృందం కృతజ్ఞతలు తెలిపారు.




# కార్పొరేట్లకు అనుకూలం ఆంధ్రకు నిరాశ మిగిల్చిన కేంద్ర బడ్జెట్

ఆత్మకూరు, **(ప్రభాత సూర్యుడు)**: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆంధ్ర ప్రదేశ్ ప్రజలకు తీవ్ర నిరాశ కలిగించిందని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి ఏ. రణధీర్, నాయకులు డి రామ్ నాయక్, ఏ సురేంద్ర, షేక్ ఇస్మాయిల్, జి.నాగేశ్వరరావు లు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాటలే ఘనం చేతులు శూన్యం విభజన చట్టంలోని అన్ని అంశాలు అమలుకు ఇస్తారని ఆశించిన ప్రజలకు తీవ్ర నిరాశే ఎదురైంది అన్నారు. మధ్యతరగతి ప్రజల జీవితాన్ని మరింత కష్టతరం చేస్తుంది మహిళలకు సంబంధించి ప్రతి బడ్జెట్లోనూ ప్రకటనలున్న కేటాయింపులు పెరగడం లేదన్నారు. వాటిని అమలు చేయడం లేదు ప్రత్యేక హోదా ఊసే లేదని విద్యా వైద్య సంస్థలు తదితర చట్టబద్ధమైన హామీలు బడ్జెట్లో చోటు చేసుకోలేదని అన్నారు. గత పది ఏళ్ల నుంచి విభజన చట్టం ప్రకారం నిధులు కేటాయించకుండా బిజెపి నిర్లక్ష్యం చేసింది అన్నారు. ఈ బడ్జెట్ లోను ఆశించిన రీతిలో కేటాయింపులు లేవన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం పైన రాజకీయ ఒత్తిడి తేవాలని, బడ్జెట్ మాటలతో సంతృప్తి పడకుండా స్పష్టమైన నిధులు సాధించాలని సిపిఎం పార్టీగా వారు కోరారు.



# దశదినకర్మ లో పాల్గొన్న దేవకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి

**వనపర్తి, (ప్రభాత సూర్యుడు):** పెద్దమందడి మండల పరిధిలోని దొడగుంటపల్లి గ్రామంలో కొత్తకోట నమస్తే తెలంగాణ విలేకర్ శ్రీనివాసులు చారి అమ్మ మృతి చెందడంతో బుధవార%శీ% దశదినకర్మలో దేవకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారితో పాటు మాజీ వైస్ చైర్మన్ వామన్ గౌడు..బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు భీమన్న. మాజీ జెడ్పిటిసి ఈశ్వర్. టిఆర్ఎస్ నాయకులు లాల్ కోట రవి. మాజీ వైస్ ఎంపీపీ భర్త గుంత మల్లేష్. కృష్ణయ్య గౌడ్. నరేష్. వికాస్. వినోద్ సాగర్. మరియు నాయకులు అమృత రెడ్డి. రామిరెడ్డి. సంధ్య శ్రీను. శ్రీనివాసులు. గాడిలా ప్రశాంత్. అయ్యన్న. వెంకటేశ్వర్ రెడ్డి. ఆనంద్. మరియు కార్పెంటర్ నాయకులు. మున్నూరు శేఖర్. కృష్ణమాచారి. ఆంధ్రప్రభ విలేకర్ గోపాల్ చారి తదితరులు పాల్గొన్నారు.




# ఫోటో ఎక్స్పో పోస్టర్ ఆవిష్కరణ

**కాజీపేట, (ప్రభాత సూర్యుడు) :** కాజీపేట లోని ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫోటో ఎక్స్పో పోస్టర్ ని బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాజీపేట లోని ఫోటోగ్రాఫర్లు వీడియో గ్రాఫర్లు పాల్గొన్నారు.



# ఘనంగా కెటిఆర్ జన్మదిన వేడుకలు

**హసన్ పర్తి, (ప్రభాత సూర్యుడు) :** బైరాన్ పల్లి గ్రామ టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు బైరి మధుకర్ రెడ్డి అధ్యక్షతన టిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పుట్టన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి టిఆర్ఎస్ పార్టీ నాయకులు గ్రామంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డాక్టర్ బండి రజని కుమార్ స్థానిక సర్పంచ్ క సాంబ రెడ్డి, జట్టి మంజుల కుమారస్వామి, వైస్ చైర్మన్ జయశంకర్ శ్రీనివాసరెడ్డి, కళ్ళబోయిన శివశంకర్, యాకూబ్ అలీ, రవీందర్ రెడ్డి, క ళ్ళబోయిన రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుక

**జఫర్గడ్, (ప్రభాత సూర్యుడు):** మండలం లోని తమ్మడపల్లి జి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ & సిరిసిల్ల శాసన సభ్యులు కేటీఆర్ జన్మదినం సందర్భంగా స్టేషన్ ఘనపూర్ మాజీ శాసన సభ్యులు డా. తాటికొండ రాజయ్య పిలుపు మేరకు బుధవారం గ్రామంలో పార్టీ శ్రేణులు బాణ సంచా కాల్చి, కేక్ కటింగ్ చేస్కుని జన్మదిన వేడుక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, శ్రేణులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థులు లక్ష్యాన్ని ఏర్పరచుకొని, లక్ష్య సాధన దిశగా ఏకాగ్రతతో ముందుకు వెళ్లాలి

## -జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్






**ఖమ్మం, (ప్రభాత సూర్యుడు):** విద్యార్థులు లక్ష్యాన్ని ఏర్పరచుకొని, లక్ష్య సాధన దిశగా ఏకాగ్రతతో ముందుకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం కలెక్టర్, రఘునాధపాలెం మండలం, వి. వెంక టాయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలో టాయిలెట్లు, త్రాగునీరు, లైటింగ్, ఫ్యాన్లు, మధ్యాహ్న భోజనం నాణ్యత తదితర సౌకర్యాలు, ఉపాధ్యాయుల బోధన గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కిచెన్ షెడ్ పరిశీలించి, మధ్యాహ్న భోజన తయారువాళ్ళతో సమస్యలు, వారి స్థితిగతులు అడిగి తెలుసుకు న్నారు. విద్యార్థులతో మమేకమై వారితో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యతోనే ప్రతిఒక్కరికి సమాజంలో గౌరవం లభిస్తుందని, విద్య మనని సమాజంలో ఉన్నత స్థానంలో నిలబెడుతుందన్నారు. కష్టంతో కాకుండా ఇష్టంగా చదవాలని, ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన అన్నారు. చదువు అనే నిచ్చెన తో ఎంత ఎత్తుకైనా ఎదగవచ్చని ఆయన తెలిపారు. లక్ష్యం పెట్టుకొని, అట్టి లక్ష్యాన్ని నోట్ బుక్ లో వ్రాసుకొని ప్రతిరోజు చూసుకొని, ఆ దిశగా దృఢనిశ్చయం తో అడుగులు వేయాలని, లక్ష్య సాధన వరకు విశ్రమించవద్దని ఆయన తెలిపారు. ఉదయం అల్పాహారం తీసుకోవాలని, సరైన భోజనం తీసుకున్నప్పుడే ఆరోగ్యంగా ఉంటారని, ఆరోగ్యంగా ఉన్ననాడే చక్కగా చదువుకోగల్గుతారని తెలిపారు. ఆటలపై దృష్టి పెట్టి, శారీరకంగా దృడంగా ఉండాలని ఆయన అన్నారు. ఇటీవల కల్వకుర్తిలో జరిగిన సౌత్ జోన్ క్రీడాపోటీల్లో ఫుట్ బాల్ క్రీడలో మూడో స్థానం పొందిన జట్టు బాలికలను కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా ఆర్ఎంఓ రాజశేఖర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. శ్రీమన్నారాయణ, ఉపాధ్యాయులు ఉన్నారు.

# రైతు రుణమాఫీ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## -డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు, మేకల మల్లిబాబు యాదవ్





**ఖమ్మం, (ప్రభాత సూర్యుడు) :** రైతు రుణమాఫీ కార్యక్రమాన్ని సద్విని యోగం చేసుకోవాలని, జాబితాలో తమ పేరు ను తెలుసుకోవాలని, కామేపల్లి డిసిసిబి పరిధిలో 934 మంది రైతులకు రుణమాఫీ మంజూరు అయిందని, దీనికిగాను రెండు కోట్ల 43 లక్షల 780 రూపా యలు రైతు రుణమాఫీ జరిగిందని డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటే శ్వరరావు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్, కామేపల్లి సొసైటీ చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం తెలిపారు. బుధవారం కామేపల్లి డిసిసిబి ని డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ తో పాటు చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం రైతుల పట్ల నిర్లక్ష్య వైఖరి వహించిందని, గిట్టుబాటు ధర లేక, అప్పులతో సతమతమయ్యారని, డిసిసిబి బ్యాంకులో పాస్ పుస్తకాలు తాకట్టుపెట్టి తీసుకున్న రుణాలను బలవంతంగా రికవరీ చేసిందని, కానీ మాట తప్పని కాంగ్రెస్ ప్రభుత్వం రెండు లక్షల వరకు రుణమాఫీ కార్యక్రమం చేపట్టిందని, ఈ కార్యక్రమం దేశంలోనే అతి గొప్ప రైతు కార్యక్రమంగా నిలిచిపోయిందని వారు అభివర్ణించారు. ఎంత లోటు బడ్జెట్లో ఉన్నప్పటికీ రైతు పక్షపాతిక కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పటికి నిలిచిపోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ రామస్వామి, సొసైటీ సీఈవో నాగయ్య, బ్యాంక్ సిబ్బందిచైర్మన్ డైరెక్టర్ ను శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బందితోపాటు పుచ్చకాయల అప్పారావు మరియు పలువురు రైతులు పాల్గొన్నారు

# పోస్ట్ ఆఫీస్ లో ఇన్సూరెన్స్ బంగారు భవిష్యత్తుకు బాటలు

**దుత్తలూరు,(ప్రభాత సూర్యుడు):** భారత తపాలా వ్యవస్థ లో పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ మరియు గ్రామీణ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్సు ఎంతో ప్రాముఖ్యత ని సంపాదిం చుకున్నాయి అన్ని నందిపాడు సబ్ పోస్టు మాస్టర్ రేపూరు పెంచల నరసయ్య తెలిపారు.ఆయన నంధిపాడు సబ్ పోస్టు ఆఫీసు పరిధిలోని తిమ్మానాయుడు పల్లి లో పోస్ట్ ఆఫీసు లో ఇన్స్యూరెన్స్ లబ్ధిదారులకు ఇంటి వద్దకు వెళ్లి చెక్కు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటివద్ద ప్రపోసల్ కలెక్ట్ చేయడం అన్ని ఇన్సూరెన్స్ కంపెనీలు చేస్తాయి కానీ క్లెయిమ్ సెట్టిల్మెంట్ కూడా తిరిగి ఇంటివద్దకి వెళ్లి ఇచ్చిన ఘనత ఒక్క పోస్టల్ డిపార్ట్మెంట్ కి మాత్రమే ఉందని తెలిపారు.24.07.24 తేదిన ఉదయగి సబ్ డివిజన్ పరిధిలో లోని తిమ్మానాయిడుపేట బీవో లో భాగం అయినా సింగనపల్లి లో జరిగిన డి సి డి బీ ప్రోగ్రాం నందు ఉదయగిరి పోస్టల్ ఇన్స్పెక్టర్ సాయి కృష్ణ రెడ్డి మాట్లాడుతూ పోస్టల్ డిపార్ట్మెంట్ లో ఇన్సూరెన్స్ చేసుకుని మధ్యలోనే కొన్ని కారణాల వలన మరణించిన వారి కుటుంబ సభ్యులకు తెలిపారు.




# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం

**మక్తల్, (ప్రభాత సూర్యుడు):** లయన్స్ క్లబ్ మక్తల్ భీమా ఆధ్వర్యంలో లయన్ శరణప్ప సహకారంతో బుధవారంమక్తల్ పట్టణంలోని శ్రీ ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు అధ్యక్షుడు డీవీ చారి తెలిపారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ,లయన్ శరణప్ప కోడలు గీతా అంబ్రేశ్ జన్మదినన్ని పురస్కరించుకొని సుమారు 500 మందికి పైగా అన్నదానం చేయడం జరిగిందన్నారు.ఆలయంలో తొలుత ప్రత్యేక పూజలు చేశామన్నారు. అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రటరీ శ్రవణ్ కుమార్ రెడ్డి, కోశాధికారి అంజన్ ప్రసాద్, సీనియర్ సభ్యులు కోళ్ళ వెంకటేష్, కట్టా వెంకటేష్, మఠం వాదిరాజ్, నాగరాజ్ , మామిళ్ల పృథ్వీరాజ్, జుబేర్, రఘు ప్రసన్న భట్, రవికుమార్ గౌడ్, కుటుంబ సభ్యులు పారిజాత, అజయ్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.



# నీరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

## - మానవత్వం చాటిన పెద్దమందడి యువకులు

**వనపర్తి, (ప్రభాత సూర్యుడు) :** పెద్దమందడి మండల కేంద్రానికి చెందిన తిక్క రాముడు అకస్మాత్తుగా మృతి చెందడం జరిగింది. ఇక రాముడిది నిరుపేద కుటుంబం కావడంతో అదే కాలానికి చెందిన యువకులు చందా రూపంలో పోగుచేసి 30,000/- రూపాలయను అందించారు. తిక్క రాముడు కుటుంబం కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు హస్పిటల్ వెళ్లి చూపించుకొనే స్తోమత లేక మానసికంగా కృంగిపోయారు. వారి కుటుంబ పరిస్థితినీ అర్థం చేసుకొని రాముడు దహన సంస్కారాలకు మరియు కుటుంబ ఆరోగ్య ఖర్చులకై కాలానీకి చెందిన యువకులు మానవతా దృక్పథంతో ఆర్థిక సహాయం అందించారు.

# కాజీపేటలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**కాజిపేట్, (ప్రభాత సూర్యుడు) :** కాజిపేట్ చౌరస్తాలో టిఆర్ఎస్ అర్బన్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి గబ్బెట శ్రీనివాస్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తెలంగాణ రాష్ట్ర మాజీ ఐటి మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పుట్టినరోజు వేడుకలను ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కార్పొరేటర్ సంకు నర్సింగరావు కాజిపేట్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన చిత్రపటం ముందు కేకలు కట్ చేశారు అనంతరం ఫాతిమా నగర్ లోని హౌస్ ఆఫ్ జాయ్ మానసిక వికలాంగుల ఆశ్రమంలో పండ్లు, బ్రెడ్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎండి అఫ్జల్ ,దువ్వ కనకరాజు, పాలడుగుల శివకుమార్, సుంచు అశోక్ ,ఎండి సోనీ, పప్పుల గోవర్ధన్, ఇమ్మడి రవి, హుస్సేన్, ఎండి సర్వర్, బర్గెల వినయ్, శంకర్ ఎండి మహమ్మద్ తండామల్ల వేణు ,మర్యా ల కృష్ణ, దొంగల వేణు, భుక్య ఉపేందర్, రాజ్ కుమార్ శ్రీకాంత్ రేవతి లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

PRINTED, PUBLISHED & OWNED BY CHERUKU UPENDAR, PRINTED AT AKSHAYA PRINTERS, H.NO.7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR (V), ABDULLAPURMET (M), HAYATH NAGAR-501 505, RANGAREDDY DIST/HYDERABAD CITY, TELANGANA. EDITOR: CHERUKU UPENDAR, PUBLICATIONS AT HAMSA PUBLICATIONS, H.NO.7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR (V), ABDULLAPURMET (M), HAYATH NAGAR-501 505, RANGAREDDY DIST/HYDERABAD CITY, TELANGANA. EMAIL: PRABHATHASURYUDUEDITOR@GMAIL.COM, RNI: TELTEL12215